
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 106
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 01-11-2023




## జయభేరి అక్షర తూటా



గాయి గాయి గావద్దు..
గజకర్ణ గోకర్ణ టక్కుట మూరా,
మాయ మోసగాళ్ళు. పాపాత్ములు..
అని పెద్ద సారు... జెప్పిండు. అంతేగాదు..

నేను ఇక్కడనే కూసుంట.. నేను కెసీఆర్ ని,
తల కోసుకుంట.. అబ్బబ్బ సార్ మాట్లాడితే...
సప్పట్లు గొట్టాలే..

నిజం మాట్లాడితే కొంత మంది కి నిద్ర బట్టదు..
ఎన్నికలలో గెలవాల్సింది ప్రజలు... నాయకులు గాదు...
అని జెప్పిన ఓ.. సారు...
అధికారం మీకెందుకు ముఖ్యమంత్రి పదవి
మాకే కావాలంటుండ్రు తెలంగాణ ప్రజలు.. మరీ..ఇద్దామా...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి'
కౌంటర్ విత్
కడారి కామెంట్స్
... 2 లో





## నా కలను నిజం చేసిన మొగోళ్లు.. మొనగాళ్లు

# నా తెలంగాణ రైతులు

జయభేరి, హుజుర్నగర్, అక్టోబర్ 31

రైతుబంధు పథకంతో ఇతర వ్యవసాయ పథకాలను అమలు చేయడంతో కేసీఆర్ కలను నిజం చేసిన మొగోళ్లు.. మొనగాళ్లు నా తెలంగాణ రైతులు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. హుజుర్నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.రైతుబంధు పదాన్ని ఈ ప్రపంచంలో పుట్టించిందే కేసీఆర్ అని సీఎం తెలిపారు. రైతుబంధు మంచిది కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తిడుతున్నాడు. దుబారా అని అంటున్నాడు. స్వామినాథనే హైదరాబాద్కు వచ్చి రైతుబంధు పథకాన్ని ప్రశంసించారు. ఇలా రైతుబంధు వద్దనే వారికి తగిన బుద్ధి చెప్పాలి. నవంబర్ 30న గుద్దుడు గుద్దితే పోలింగ్ బాక్సులు పగిలిపోవాలి అని కేసీఆర్ అన్నారు.రాష్ట్ర మలి దశ ఉద్యమ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరును గుర్తు చేస్తూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. '1956లో చిన్న పొరపాటు తెలంగాణ కాంగ్రెస్ చేసినందుకు 56 సంవత్సరాలు తెలంగాణ ఏడ్చింది. కరెంటు లేదు. మంచినీళ్లు లేవు. అయితయనుకున్న ప్రాజెక్టులు కాలే.. గొడగొడ ఏడ్చినం. ఉద్యోగాలు పోయినయ్.. నిధులు పోయినయ్. కండ్లు అప్పగించి చూసినం. మళ్లీ 2001లో మళ్లీ మొదలు పెట్టి కొట్లాడితే.. ఇదే కాంగ్రెస్ మనల్ని మోసం చేసింది' అన్నారు.తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్రెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి వాగ్బాణాలు సంధించారు. 'మొన్న నేను ఉన్నది ఉన్నట్లు చెబితే ఉత్తమ్ కుమార్రెడ్డి ఎగిరెగిరిపడ్డడు. నాగార్జున సాగర్ నెహ్రూ

మిగతా 2 లో

# ఆధార్ డేటా లీక్ ప్రకంపనలు

జయభేరి, బెంగళూరు, అక్టోబరు 31

దేశ చరిత్రలో అతి పెద్ద డేటా లీక్ బయటపడింది. 81.5 కోట్ల మంది భారతీయుల ఆధార్ సమాచారం డార్క్ వెబ్లో అమ్మకానికి ఉంచారు. ఐసిఎంఆర్ వద్ద అందుబాటులో ఉన్న 81.5 కోట్ల మంది భారతీయుల డేటా డార్క్ వెబ్సైట్లో విక్రయానికి అందుబాటులో ఉంది. ఇందులో ఆధార్, పాస్పోర్ట్ వివరాలతోపాటు పేరు, ఫోన్ నంబర్, చిరునామా వంటి ముఖ్యమైన సమాచారాన్ని హ్యాకర్లు 'బ్రీచ్ ఫోరమ్స్'పై పోస్ట్ చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆధార్లో నిక్షిప్తమైన భారతీయుల బయోమెట్రిక్ వివరాల భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది.భారతీయుల డాటా చోరీ విషయాన్ని ముందుగా అమెరికాకు చెందిన సైబర్ సెక్యూరిటీ, నిఘా విభాగమైన 'రీసెక్యూరిటీ' సంస్థ బయటపెట్టింది. అక్టోబర్ 9న PWN0001 అనే మారుపేరుతో పిలిచే ఒక వ్యక్తి 81.5 కోట్ల మంది భారతీయ పౌరుల ఆధార్, ఆధార్ వివరాలను ఉల్లంఘన ఫోరమ్లో పోస్ట్ చేసినట్లు రీ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. తమ వద్దనున్న డాటాకు రుజువుగా నాలుగు శాంపిల్స్ను కూడా సదరు అజ్ఞాత వ్యక్తి బయటపెట్టారు. ఒక్కో శాంపిల్లో లక్ష మందికి సంబంధించిన 'గుర్తించదగిన వ్యక్తిగత సమాచారం (పీఐఐ)' ఉన్నట్టు చెప్తున్నారు. భారత ఆరోగ్య వ్యవస్థపై హ్యాకర్లు దాడులు చేయటం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఢిల్లీలోని ఎయిమ్స్పై సైబర్ దాడులు జరిగాయి. సర్వర్లన్నింటినీ తమ స్వాధీనంలోకి తెచ్చుకున్న హ్యాకర్లు ఔట్పేషెంట్ విభాగంలోని రోగుల రికార్డులన్నీ ప్రభావితం చేశారు. తాజా కొవిడ్ పరీక్షలు జరిపిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయా వైద్య సంస్థలు సేకరించిన పౌరుల వివరాలు ఐసీఎంఆర్కు, జాతీయ సమాచార

మిగతా 2 లో



# కాంగ్రేసులో ఎవరు..?

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 31

పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి వలసల బాట పట్టారు.కాంగ్రెస్ టికెట్ ఆశించినటువంటి కాటా శ్రీనివాస్ గౌడ్ కి అధిష్టానం ఇంకా టికెట్ ప్రకటించకపోవడం తో నిరాశకు లోనైనా కాటా ప్రధాన అనుచరుడు పటోళ్ల భాస్కర్ రెడ్డి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం

మిగతా 2 లో

# టీ బీజేపీకి.. దారేదీ..



జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 31

తెలంగాణలో బీజేపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నట్లుగా కనిపిస్తోంది. ఆ పార్టీకి ఒక్కరొక్కరుగా అగ్రనేతలు దూరం అవుతున్నారు. తెలంగాణలో అధికారమే తరువాయి అంటూ ఆర్భాటంగా ఇతర పార్టీల నుంచీ చేరికల కోసం ఏకంగా చేరికల కమిటీనే ఏర్పాటు చేసి, ఆ కమిటీ సారథ్య బాధ్యతలు

మిగతా 2 లో



# చంద్రబాబుకు మధ్యంతర బెయిల్

జయభేరి, విజయవాడ, అక్టోబరు 31

స్కిల్ డెవలప్మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు కాస్త ఊరట లభించింది. ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో 52 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎట్టకేలకు స్వల్ప ఊర ట లభించింది. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆయన ఆరోగ్యం దృష్ట్యా సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తున్న హైకోర్టు తీర్పునిచ్చింది. నవంబర్ 24వ తేదీ దాకా ఈ మధ్యంతర బెయిల్ వర్తించనుంది. ఆ రోజు సాయంత్రం తిరిగి సరెండర్ అవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది బెయిల్ మాత్రమేనని, విచారణ పై ఎలాంటి ప్రభావం ఉండదని న్యాయనిపుణులు చెప్తున్నారు. చంద్రబాబు వయసు, ఆరోగ్య సంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకుని బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్పై సోమవారం జరిగిన విచారణలో చంద్రబాబు తరపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదించారు. చంద్రబాబు కాటారాక్ట్ సమస్య గురించి ఇటీవల స్వల్ప వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆయనకు కాటారాక్ట్ ఆపరేషన్ చేయాలని టీడీపీ నాయకులు చెప్తుంటే, వెంటనే చేయాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పినట్టు అధికారులు చెప్తూ వచ్చారు. విచారణలో భాగంగా

మిగతా 2 లో

# మేడ్చల్ అడ్డా కిస్కా హై..

తొడగొట్టే
మంత్రి మల్లారెడ్డి కి
ఫిర్ ఏక్ బార్
ఛాన్స్ హై..

3 లో

# శామిర్ పేట పెద్ద చెరువులో వ్యర్థాలను తొలగించిన అధికారులు

## జయబేరి దినపత్రికలో ప్రచుతమైన కథనానికి స్పందన

జయభేరి, శామిర్ పేట :

జయబేరి దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కలుషితం అవుతున్న పెద్ద చెరువు కథనానికి అధికారులు స్పందించారు. చెరువులో పేరుకపోయినా వ్యర్థాలను వినాయక ప్రతిమలను జేసీబీ సహాయంతో చెరువులో నుంచి తీసి ట్రాక్టర్ లో తరలించారు. దీంతో చెరువు పరిసరాలు శుభ్రం చేశారు. కలుషితం అయినా వ్యర్థాలను తొలగించడంతో పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.


కలుషితం అవుతున్న పెద్ద చెరువు
వినాయక నిమజ్జన వ్యర్థాలను తొలగించని అధికారులు
శామీర్ పేట్ చెరువులో వ్యర్థాలను పట్టించుకోని అధికారులు.. వినాయక నిమజ్జన వ్యర్థాలను తొలగించని అధికారులు
జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్29 :
స్వయంగా సీఎం కెసిఆర్ దృష్టి సారించి శామీర్ పేట పెద్ద చెరువు అభివృద్ధికి సుమారుగా రూ. 25 కోట్లు మంజూరి చేశారు. ఆ నిధులతో ఓ వైపు టూరిజం శాఖ అధికారులు హంగులు తీర్చి దిద్దుతుంటే స్థానిక




# సెంచరీ కొడుతున్న ఉల్లి

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 31

ఉల్లి ధరలు దేశ వ్యాప్తంగా పెరిగిపోయాయి. మొన్నటి వరకు కేజీ టమాటా రూ.200 వరకు పలకడంతో మధ్య తరగతి ప్రజలేవ్వరూ టమాటాలను కొనే దైర్యం చెయ్యలేదు.వాటి కోసం దొంగతనాలు, హత్యలు జరగడం కూడా ఇటీవలే కాలంలో చూశాం.అయితే ఇప్పుడు ఉల్లి ధర కూడా అదే రీతిలో ముందుకు సాగుతుంది.సాధారణంగా ఉల్లిని కోస్తే కన్నీళ్లు వస్తాయి కానీ ఇప్పుడు ఉల్లి ధరను చూసినా కన్నీల్లే వస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ లో కేజీ ఉల్లి ధర రూ.80 ఉండగా హోల్సేల్ దుకాణాల్లో రూ.6070 వరకు పలుకుతుంది.అయితే చిన్న వ్యాపారులు మాత్రం రూ.8085 మధ్య విక్రయిస్తున్నారు. సాధారణ రోజుల్లో అయితే కేజీ ఉల్లి ధర రూ.20 వరకు పలికేది కానీ ఇప్పుడు 100 రూపాయిలు పెడితే కేవలం ఒక కేజి మాత్రమే వస్తుండటంతో జనం ఉల్లిని కొనేందుకు భయపడుతున్నారు. అయితే వర్షాకాలంలో కర్ణాటక రాష్ట్ర రైతులు ఉల్లిని భాగా పండిస్తారు అక్కడ నుండి తెలంగాణ కు సరఫరా చేస్తూ ఉంటారు. దీపావళి పండుగ వరకు ఇవే ధరలు కొనసాగుతాయని అంటున్నారు నిపుణులు.రానున్న రోజుల్లో కేజీ ఉల్లి ధర రూ.100 దాటిన ఆశ్చర్యపోన్నకర్లేదు అని నిపుణులు చెబుతున్నారు.

# గజ్వేల్ గరంగరం

# కెసిఆర్ Vs ఈటెల

2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్

వాదనలు విన్న హైకోర్టు...నవంబర్ 24దాకా మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ వచ్చినందున ఈ సాయంత్రమే బయటకు వచ్చే అవకాశం ఉంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో 52 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎట్టకేలకు స్వల్ప ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆయన ఆరోగ్యం దృష్ట్యా సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తున్న హైకోర్టు తీర్పునిచ్చింది. నవంబర్ 24వ తేదీ దాకా ఈ మధ్యంతర బెయిల్ వర్తించనుంది. ఆ రోజు సాయంత్రం తిరిగి సరెండర్ అవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది బెయిల్ మాత్రమేనని, విచారణపై ఎలాంటి ప్రభావం ఉండదని న్యాయనిపుణులు చెప్తున్నారు. చంద్రబాబు వయసు, ఆరోగ్య సంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకుని బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్పై సోమవారం జరిగిన విచారణలో చంద్రబాబు తరపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదించారు. చంద్రబాబు కాటారాక్ట్ సమస్య గురించి ఇటీవల స్వల్ప వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆయనకు కాటారాక్ట్ ఆపరేషన్ చేయాలని టీడీపీ నాయకులు చెప్తుంటే, వెంటనే చేయాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పినట్టు అధికారులు చెప్తూ వచ్చారు. విచారణలో భాగంగా వాదనలు విన్న హైకోర్టు...నవంబర్ 24దాకా మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ వచ్చినందున ఈ సాయంత్రమే బయటకు వచ్చే అవకాశం ఉంది.ఆరోగ్య కారణాల రీత్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు తరపు లాయర్లు కోరారు. చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్ వాదనలు వినిపించారు. చంద్రబాబు వయసు, ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ విజ్ఞప్తి పరిశీలించాలని కోరారు. కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారన్నారు.52 రోజులకుపైగా జైలులో రిమాండ్లో ఉన్న అంశాన్ని న్యాయవాదులు వివరించారు. అనారోగ్య సమస్యలతో చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు గతంలో ఒక కంటికి ఆపరేషన్ జరిగిందని..రెండో కంటికి ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పిన అంశాన్ని కోర్టుకు నివేదించారు. హైకోర్టుకు దసరా సెలవులకు ముందు పదే పదే బెయిల్ పిటిషన్లపై వాయిదాలు పడ్డాయి. తర్వాత విచారణ వాయిదా వేశారు. వెకేషన్ బెంచ్లో విచారణ జరిగినా న్యాయమూర్తి నాట్ బిఫోర్ మీ చెప్పటంతో కేసు వాయిదా పడింది. ఏసీబీ కోర్టు బెయిల్ నిరాకరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం విచారణకు రాగా చంద్రబాబుకు సంబంధించిన మెడికల్ రిపోర్టులను కోర్టు ముందు ఉంచాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్లతో పాటుగా చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించిన నివేదికలను న్యాయవాదులు జత చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తరువాత ఈ 50 రోజుల్లో కొత్తగా పురోగతి లేదని ఆయన తరపు న్యాయవాదులు కోర్టుకు నివేదించారు. అదే సమయంలో కొత్తగా ఆరోపణలు కూడా లేవని వివరించారు. చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ పిటిషన్ తో పాటు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై వాదనలు వినిపించేందుకు చంద్రబాబు తరపులాయర్ సిద్ధార్థ లూథ్రా సిద్ధమయ్యారు. అయితే.. సీఐడీ తరపు లాయర్ ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తమకు సమయం కావాలని కోరారు. దీంతో వాదనలు ఎప్పుడు వినాలన్న అంశంపై మంగళవారం నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు తరపు లాయర్ల వాదనతో ఏకీభవిస్తూ తీర్పు వెల్లడించారు. ఇప్పటికే తనపై నమోదైన కేసుల్లో సెక్షన్ 17A వర్తిస్తుందని తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను క్వాష్ చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిపై విచారణ పూర్తి అయింది. తీర్పు రిజర్వ్ అయింది. నవంబర్ ఎనిమిదో తేదీ లోపు తీర్పు వెలువడే అవకాశం ఉంది.

**బెయిల్ కండిషన్స్ ఇవే..**

1. ఇద్దరు వ్యక్తుల షూరిటీతో లక్ష రూపాయల బెయిల్ బాండ్ కోర్టుకు సమర్పించారు. 2. పిటిషన్దారు(చంద్రబాబు) తన సొంత ఖర్చులతో తనకు నచ్చిన ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చు. 3. పిటిషన్దారు ఎక్కడ చికిత్స తీసుకుంటున్నారు. వైద్యుల వివరాలు ఏంటీ అనేది సీల్డ్ కవర్లో రాజమండ్రి జైలు సూపరింటెడెంట్కు సమర్పించాల్సి ఉంటుంది. అది కూడా పిటిషన్దారు సరెండర్ అయిన టైంలో ఇవ్వాలి. 4. కేసుపై ప్రభావం చూపే పనులు చేయరాదు. కేసుపై ఎఫెక్ట్ పడేలా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ బెదిరించడం కానీ, హామీలు ఇవ్వడం కానీ చేయకూడదు. 5. నవంబర్ 28వ తేదీ ఐదు గంటల కల్లా రాజమండ్రి జైలు సూపరింటెడెంట్ ముందు సరెండర్ అవ్వాలి.

## టీ బీజేపీకి.. దారేదీ..

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటలకు అప్పగించినా కూడా.. ఆ పార్టీ ఇతర పార్టీల నుంచి వచ్చి చేరేవారికి విశ్వసనీయత కలిగిన ఆప్షన్ గా కనిపించడం లేదు సరికదా ఇప్పటికే పార్టీలో ఉన్న వారు కూడా మునిగిపోయే నావను ఎలా నమ్ముకుంటాం అనుకుంటున్నారో ఏమో ఒక్కరొక్కరుగా పార్టీని వీడుతున్నారు.అలా వీడుతున్నట్లు ప్రకటిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వస్తోంది. ఇప్పటికే మునుగోడు ఉప ఎన్నికకు కారణమైన కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డి పార్టీని వీడారు. ఆ సందర్భంగా ఆయన చేసిన ప్రకటన రాష్ట్ర బీజేపీ నాయకులకే కాదు, ఆ పార్టీ అధిష్ఠానానికి కూడా దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా చేసింది. గతంలో తాను కాంగ్రెస్ కు రాజీనామా చేయడానికి కారణం.. తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పాలనను అంతమొందించాలంటే అప్పట్లో బీజేపీయే సరైన పార్టీగా కనిపించిందనీ, అప్పట్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను దీటుగా ఎదుర్కొనే పరిస్థితి లేదని భావించి, శాసన సభ్యత్వాన్ని కూడా వదులుకుని రాజీనామా చేసి బీజేపీలో చేరాననీ గుర్తు చేసిన ఆయన ఇప్పుడు బీజేపీని వీడడానికి కూడా అదే కారణం చెప్పారు. బీఆర్ఎస్ తో గట్టిగా తలపడుతుందని భావించిన బీజేపీ ఇప్పుడు ఆ పార్టీ పట్ల మెతక వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ఆ కారణంగానే పార్టీ వీడుతున్నానని అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని వస్తున్న విమర్శలు, ఆరోపణలకు బలం చేకూర్చారు. ఇప్పుడు తాజాగా మాజీ ఎంపీ వివేక్ కూడా బీజేపీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరడానికి రంగం సిద్ధమైందని అంటున్నారు. మాజీ ఎంపీ వివేక్ సోదరుడు ఇప్పటికే బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వివేక్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన రేవంత్, వివేక్ భేటీ ఫలవంతమైందనీ, ఆయన కాంగ్రెస్ గూటికి చేరడం ఇక లాంఛనమేనని రాజకీయవర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో బీజేపీ తెలంగాణలో కాంగ్రెస్ ను నిర్వీర్యం చేయడానికి ఇంత కాలం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తూ వచ్చిన బీజేపీకి ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యినట్లుగా కనిపిస్తోంది. బీజేపీ ముక్త తెలంగాణ దిశగా రాజకీయ పరిణామాలు మారుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పరిశీలకులు అంటున్నారు.

## కాంగీరేసులో ఎవరు..?

మహిపాల్ రెడ్డి సమక్షం లో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు.ఆదివారం సాయంత్రం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయ భాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ అధ్యక్షులు పట్లోళ్ళ భాస్కర్ రెడ్డి వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వ్యతిరేకి అయిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు చీదరించుకుంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఉనికి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి ఏర్పడ్డాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. 60 ఏళ్ల పాటు తెలంగాణను పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. 2009 ఎన్నికల్లో మేనిఫెస్టోను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. నేడు ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తోందని అన్నారు. పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ లో నీలం మధు చేరికతో టికెట్ పోరు మొదలయింది. ఇప్పటికే కాంగ్రెస్ కు బలమైన నాయకుడుగా ఉన్నకాటా కి టికెట్ ఇస్తారా .. లేక నీలం మధు కు ఇస్తారా అని కాంగ్రెస్ కార్యకర్తలు డైలమాలో పడ్డారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన రెండవ లిస్ట్ లో కూడా పటాన్చెరు అభ్యర్థి తేలకపోవడంతో, ఎవరికి టికెట్ వరిస్తుందా అని ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం పటాన్చెరు నియోజకవర్గంలో జీవనం సాగిస్తున్నారని, వారందరినీ సొంత కుటుంబ సభ్యుల వలే చూసుకుంటూ వారి ఆర్థిక ప్రగతికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈసమావేశానికి హాజరైన ఉత్తరప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ ఠాకూర్ పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ములంగా మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో 29 రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే జీఎంఆర్ హ్యాట్రిక్ విజయానికి సంపూర్ణ సహకారం లభించిందని ఆయన అన్నారు.

# గజ్వేల్ గరంగరం

## కెసిఆర్ Vs ఈటెల

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో 2023 ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి... ఇప్పటికే అధికార ప్రభుత్వం స్థానికులకే మళ్లీ బీఫామ్ ఇవ్వడంతో ఎన్నికల తేదీ నవంబర్ 30వ తేదీ కూడా ప్రకటించడంతో ఇక అభ్యర్థులు ఎవరెవరు ఎక్కడెక్కడ ఎమ్మెల్యే నామినేషన్ వేయాలో తేల్చేసుకున్నారు... వేయి క్రమంలో గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ కి పోటీగా ఈటల రాజేందర్ దిగుతుండడంతో రాష్ట్రం మొత్తం గజ్వేల్ వైపే చూడనుంది.. 'జయ భేరి'... కౌంటర్ విత్ కడారి ప్రత్యేక కథనం...**



**జయభేరి, హైదరాబాద్ :**

గజ్వేల్ నియోజకవర్గంలో 2014, 2018లో సీఎం కేసీఆర్ గెలిచినప్పటికీ ఈసారి 2023 ఎన్నికల్లో అంత ఈజీగా గెలుపు అవకాశాలు అక్కడ కనిపించడం లేదు.. ఎందుకంటే 2014, 2018లో ఎమ్మెల్యేగా ఇక్కడి నుంచి గెలిచి వెళ్లిన సీఎం కేసీఆర్ ఒక్కసారైనా ఈ నియోజకవర్గంలో అక్కడి నాయకులను ప్రజలను ఏరోజు మందలించిన పాపను పోలేదని ఈ మధ్యనే మండల జిల్లా నాయకులు తిరుగుబాటు చేయడంతో ఒక మెట్టు దిగిన సీఎం కేసీఆర్ వెంటనే వారిని ఫామ్ హౌస్ కాకుండా వేరే చోట ఒక మీటింగ్ ను ఏర్పాటు చేసి దాదాపు వారికి క్షమాపణలు చెప్పినట్టుగా మనం చూస్తున్నాం. **అంటే తన ఓటమి తప్పదని తెలుసుకున్న సీఎం కేసీఆర్ తన నియోజకవర్గమైన గజ్వేల్ కి హుటా హుటిన బయలుదేరి కాక పట్టి యత్నాలను ముమ్మరంగా చేశారు... అందుకు నిదర్శనంగా నెలలో ఒక్కరోజు కచ్చితంగా మీతో కలిసి మాట్లాడతాను అని తన నాయకులతో చెప్పి వారి మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం అయితే చేశాడు కానీ అసలు కెసిఆర్ కి ఎక్కడో మూల భయం పట్టుకుంది అనేది నగ్నసత్య ం. ఎందుకంటే ఆయన ఈ మధ్య చేస్తున్న విజయభేరి సభలలో స్పష్టంగా కేసీఆర్ మాటలు వణుకు పుట్టించే ముఖ కవళికలు ఆయన మాట్లాడుతున్న మాటలు అనుమానం రేకెత్తిస్తున్నాయి... ఓడిపోతే నాకేం నష్టం లేదు రెస్ట్ తీసుకుంటాను తెలంగాణ తెచ్చింది మీకోసమే అంటూ తన భుజాల మీద ఉన్న బరువును దించేసుకున్నట్టుగా ఆయన మాటలో అర్థం అవుతుంది..**

ఇక దీనికి తోడు ఈటల రాజేందర్ ఎలాగైనా సరే కేసీఆర్ను ఓడించి చరిత్ర సృష్టించాలనుకునే యత్నంలో భాగంగా ఈటల రాజేందర్ బిజెపి తరఫునుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవ నామినేషన్ గజ్వేల్ లో వేయడం ఖాయం అనిపిస్తుంది... ఇక ఇదే గనక జరిగితే హోరాహోరీగా బిజెపి వర్సెస్ బి ఆర్ ఎస్ లు అన్నట్టుగా ఎన్నికల సమరం కొనసాగనుంది.. ఈటెల రాజేందర్ నికార్సైన కమ్యూనిస్టు వాదంతో పెరిగిన తెలంగాణ బిడ్డ.. తెలంగాణ ఉద్యమంలో ఇప్పుడున్న శాసనసభలో ఉన్న మంత్రులు ఎవ్వరూ లేని కాలంలోనే తెలంగాణ ఉద్యమంలో మొదటిసారిగా శాసనసభలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దీటుగా సమాధానం ఇచ్చి తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిన బీసీ నేత.... ఈమధ్య బీజేపీ బీసీ నేతని ముఖ్యమంత్రి చేస్తా అని చెప్పడంతో ఇప్పుడు ముఖ్యమంత్రి ఈటల రాజేంద్ర లేకపోతే బండి సంజయ్య అన్న అనుమానాలు ప్రజల్ని వెంటాడుతూ ఉన్నాయి... బలహీన వర్గాలకు ఈటెల రాజేందర్ సుపరిచితుడే.. కెసిఆర్ తనకు చేసిన అన్యాయాన్ని వివరించే ప్రయత్నం బాగానే చేస్తాడు ఈటెల రాజేందర్ ఇదే క్రమంలో ఓటర్ల నాడి కూడా పట్టుకునే ప్రయత్నం చేస్తాడు... కెసిఆర్ కంటే ఈటెల రాజేందర్ కు ఈ నేల చరిత్ర పోరాటపటిమా ఉద్యమ నేపథ్యం ఈటల రాజేందర్ కి ఎక్కువగా ఉంది... అందుకే ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఈటెల రాజేందర్ నా కుడి భుజం అని చెప్పిన కేసీఆర్ రాను రాను ఈటెల రాజేందర్ ని ఒక నెపంతో పొమ్మనలేక పొగ పెట్టి బయటికి వెళ్ళగొట్టాడు... **ఇక ఇక్కడి నుంచి కేసీఆర్ కి పతనం మొదలైందా అని అనిపించేంతగా ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గం లో కేసీఆర్ కి ఓటమి భయం పట్టుకుంది... నిజానికి కెసిఆర్ గజ్వేల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అక్కడి ప్రజలకు ఏనాడు కనపడలేదు వారితో మాట్లాడలేదు వారి కష్టసుఖాలను తెలుసుకోలేదని ఆరోపణలు గుప్పున వినపడుతున్న నేపథ్యంలోనే వారిని కలిసి నచ్చ చెప్పాడు కానీ నమ్మకం అయితే కేసీఆర్ కి కలగలేదు అనేది సత్యం... ఇక ఈటల రాజేంద్ర దెబ్బలకు కేసీఆర్ విలవిలలాడేనా!?**

ఒకవేళ ఇదే నిజమైతే తెలంగాణలో కెసిఆర్ కథ కంచికే చేరుతోందా అన్న సందేహం రాకమానదు... తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన తెలంగాణ జాతిపితగా కేసీఆర్కు మంచి పేరే ఉంది కానీ ఆయన కింద పని చేస్తున్న ఎమ్మెల్యేల పనితీరే ఇప్పుడు ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి... ఇక గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ ఎలాగైనా గెలవడానికి ఎంతటికైనా తెగించే అవకాశం లేకపోలేదు... ఆరు నూరైనా నూరు ఆరైనా కిందికి మీదికి మీదికి కిందికి చేసి ఎలాగైనా నెగ్గ గలుగుతాడు కెసిఆర్... కెసిఆర్ అంటే రాజకీయ చాన్ ఇచ్చాడు ఉపాయాలు ఎన్నో ఆయన మస్తిష్కంలో ఇప్పటికే మెదలాడుతూనే ఉంటాయి... నామినేషన్ పడిన తరువాత ఆ పోరు ఎలా సాగుతుందో మరొక కథనంలో తెలుసుకుందాం...



...కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్



## బండారి లక్ష్మారెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్, నెహ్రూ నగర్ కేబుల్ చౌరస్తా నుండి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదలైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. తమ అభిమాన నాయకుడు రావడంతో దారి పొడవునా గులాబీ పూలు జల్లుతూ, పుల దండలు వేసి శాలువాలతో సత్కరిస్తూ, మంగళ హారతులిస్తూ మహిళా ఓటర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అందరినీ ఆత్మీయంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతూ గులాబీ సైన్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.



▶▶ మొదటిపేజీ తరువాయి

## నా తెలంగాణ రైతులు

కట్టించారన్నడు.. మరి నేను కట్టించానని చెప్పానా? నెహ్రూ కట్టలేదని చెప్పానా? అబద్ధాలు చెప్పే అవసరం మాకుందా? కట్టాల్సిన చోట కట్టలేదు.. రావాల్సిన నీళ్లు వస్తవలేవు.. కుడికాలువకు ఎక్కువ నీళ్లు పెట్టుకున్నరు.. ఎడమ కాలువను నాశనం పెట్టించారని మొదటి నుంచి మొత్తుకుంటున్నం. ఇది జరుగుతున్న సత్యం' అన్నారు. 'ఒక విషయం మాత్రం బాగా కండ్లారా చూశారు. ఇదే ఉత్తమ్ కుమార్రెడ్డి మంత్రిగా ఉన్నడు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బాజాప్తా ముఖ్యమంత్రితో అసెంబ్లీలో కొట్లాడుతున్నరు. అడిగిన జవాబు లేక చెప్పే తెలివిలేక ముఖ్యమంత్రి కిరణ్కుమార్రెడ్డి లేచి ఒకమాట అన్నడు. ఇంత మంది కాంగ్రెస్ మంత్రులున్నరే.. అందులో ఒక్కడూ మొగోడు లేకుండనా? ఒక్క తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే.. మంత్రో.. ముఖ్యమంత్రిగా ఉండి అలా ఎలా మాట్లాడుతారు.. మేమంతా తెలంగాణ బిడ్డలం.. మా ముందే ఈ మాట అంటవా?.. అని లేచి నిలబడాలి.. అవసరమైతే రాజీనామా మొఖానికి కొట్టాలి. మరి ఎక్కడికిపాయే పౌరుషం.. ఇవాళ హుజూర్నగర్లో ఓట్లు కావాలి.. నల్లగొండలో ఓట్లు కావాలి.. నాగార్జునసాగర్లో ఓట్లు కావాలి.. కానీ తెలంగాణ ప్రజల బాధమాత్రం అవసరం లేదు. ఒక్కటే మాట మనవి చేస్తున్నా'నన్నారు. 'తెలంగాణ ఇస్తమని నమ్మబలికి 2004లో పొత్తు పెట్టుకొని గద్దకు ఎక్కారు. మనిషికిన్ని మంత్రి పదవులు పంచుకుని గద్దెకెక్కారు. 'తీర్థం పోదాం తిమ్మక్కంటే.. నువ్వు గుల్లె నేను చలిలే' అన్నట్లుగా అయిపోయింది. తీర్థం అయిపోయింది అధికారం వచ్చింది.. మంత్రి పదువులు వచ్చినయ్. తెలంగాణను వదిలిపెట్టారు. 14 ఏళ్లు గడిచిన తర్వాత తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడే ఏదో ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు పూనుకుంటే అప్పుడు తెలంగాణ కోసం దిగివచ్చారు. ఆ సమయంలో వీరంతా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజీనామా చేసిండా.. రాజీనామాలు చేయమంటే లాగులు తడిసిపోయినయ్. గజగజ వణుక్కుంటూ పోయారు.. కిందనో మీదనో మనం తెచ్చాం. తెచ్చిన తర్వాత ప్రజలకు చెప్పాను.. న్యాయం చెప్పండి ఎవరైతే తెలంగాణకు ఇంత వెలుగుపెడతరో.. ఎవరు తండ్లాండుతరో వాళ్లను గెలిపివ్వమని చెప్పాను. టీఆర్ఎస్ను గెలిపించారు. పని చేసుకుంటూ పోతున్నాం' అన్నారు.

## ఆధార్ డేటా లీక్

కేంద్రానికి (ఎన్ఐసీ), కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు అందించారు. ఈ మూడు ప్రదేశాలలో ఎక్కడి నుంచి డాటా చోరీ అయిందో తెలియాల్సి ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. లీక్ అయిన డేటాలో భారతీయ పౌరుల వ్యక్తిగత వివరాలతో కూడిన 1,00,000 ఫైల్స్ ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. హంటర్ అనలిస్ట్ ఈ డేటా జెన్యూన్ అని, ఆధార్ కార్డు డేటాను ప్రభుత్వ వెబ్ సైట్లోని వెరిఫై ఆధార్ ఫీచర్ ద్వారా సరిపోల్చి చూశాడని తెలిపింది. డాటా చోరీ విషయం తెలిసిన వెంటనే వివిధ ప్రభుత్వ సంస్థలు, మంత్రిత్వశాఖలకు చెందిన ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా డేలా లీక్ గురించి ఐసీఎంఆర్ని అప్రమత్తం చేసింది. అమ్మకానికి కోసం విడుదల చేసిన డేటాను ఐసిఎంఆర్ ప్రధాన డేటాతో సరిపోల్చాలని ఏజెన్సీ కోరింది.భారతదేశంలోని ఒక పెద్ద వైద్య సంస్థ ఉల్లంఘనను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ప్రారంభంలో, సైబర్ నేరగాళ్లు AIIMS సర్వర్లను హ్యాక్ చేశారు. 1TB కంటే ఎక్కువ డేటాను స్వాధీనం చోరీ చేశారు. 2022 డిసెంబర్లో, ఢిల్లీలోని AIIMS డేటాను చైనీయులు హ్యాక్ చేసి రూ. 200 కోట్ల క్రిప్టో కరెన్సీని డిమాండ్ చేశారు. గత నెలలో జార్ఖండ్లోని ఆయుష్మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్సైట్ నుంచి డేటా చోరీకి గురైంది. 3.2 లక్షల మందికి పైగా రోగుల రికార్డులను డార్క్ వెబ్లో విక్రయానికి ఉంచారు.

# మేడ్చల్ అడ్డా కిస్కా హై..

## తొడగొట్టే మంత్రి మల్లారెడ్డి కి ఫిర్ ఏక్ బార్ ఛాన్స్ హై..

- మార్పు రావాలంటే ప్రభుత్వం మారాల్సిందే -కాంగ్రెస్ అభ్యర్థి వజ్రెష్ యాదవ్
- ఆత్మగౌరవం గెలవాలనేదే లక్ష్యం- బి.ఆర్.పి అభ్యర్థి మంచినీళ్లు లక్ష్మణ్
- బిజెపి అభ్యర్థి గా నియమిస్తే బీసీలమంతా ఏకమై గెలిచి చూపిస్తా రవీందర్ గౌడ్
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సస్యశ్యామలంగా కొనసాగిన కేసీఆర్ పాలకవర్గం ఇప్పుడు గద్దె దిగనుందా.
- పార్టీ పలుకుబడి పదవి అడ్డం పెట్టుకొని కోట్లు విలువ చేసే భూములను కొల్లగొట్టారు అనే ఆరోపణలు బిఆర్ఎస్ పార్టీ పై వున్నాయి.
- తాజాగా నెంబర్ వన్ లిస్ట్ లో ఉన్న మంత్రి మల్లారెడ్డి పై సామాజిక నేత పోటీ చేస్తున్న విషయం ప్రస్తుతం వైరల్ గా మారింది.

**జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్31 :**

మేడ్చల్ నియోజకవర్గం లో నాకు పోటె లేదంటూ తొడలు కొడుతున్న మంత్రి మల్లారెడ్డి పై బీసీ వర్గానికి చెందిన స్థానిక నేతలు రంగంలోకి దిగడం చర్చనీయా అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్. తెలంగాణ రాష్ట్రని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి. ప్రతి పేద వాడికి నిత్యవసర వస్తువులు రావాలంటే కాంగ్రెస్ పార్టీకి అధికారం కావాలి, ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే ప్రశ్నించే గొంతు ఉండాలి. ప్రతిఆడబిడ్డలకు కు అండగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి. ముఖ్యగ ,రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి గృహజ్యోతి, చేయూత వంటి పథకాలు అమల్లోకి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందే.

**ఆత్మగౌరవమే లక్ష్యం బిఆర్పి అభ్యర్థి మంచినీళ్ల లక్ష్మణ్**

ప్రతి పేదవారికి ఉచిత విద్య వైద్యం, ఉపాధి, నైపుణ్యం, నాయం, ఉండాలి అనేదే లక్ష్యం. గత 14 సంవత్సరాల నుండి ఎలాంటి లాభపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం ఉపాధి విద్య వంటివి అందిస్తూ అందరి హృదయాలలో స్థానం కల్పించుకున్నానాని మంచినీళ్ల లక్ష్మణ్ అన్నారు. తాను ప్రజలకు అందించిన సేవలే రేపటి గెలుపుకి లక్ష్యమని అదే ఆత్మగౌరవంగా మిగులుతుందని అన్నారు.










**బిజెపి అభ్యర్థి రవీందర్ గౌడ్**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులే ఇందుకు నిదర్శనం. నాడు తెలంగాణ రాష్ట్రంలో హరుకులైన ప్రతి ఒకరికి అధిక మొత్తంలో పెన్షన్లు ఇస్తున్నారు అంటే అందులో సగం కేంద్ర ప్రభుత్వానిదే, అదేవిధంగా నేషనల్ హైవేలు వేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేస్తుంది మా కేంద్ర ప్రభుత్వం, ఇతర ప్రాంతాలకు వెళ్లే పేద మధ్యతరగతి ప్రజలకు వందే భారత్ రైలు అందుబాటులోకి తెచ్చింది బీజేపీ, ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం లో అమలు కావాలంటే బిజెపి పార్టీ గెలవాల్సిందే.. మంత్రి పై కాంగ్రెస్ బిజెపి, బిఆర్పి అభ్యర్థుల పొటా పోటీ ఏ విధంగా ఉంటుందో ప్రతిరోజు ప్రత్యేక కథనాలతో మీ ముందుకు.



## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### అలియాబాద్ వాస్తవ్యుడు బ్రహ్మానంద రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్31:**

అలియాబాద్ గ్రామంలోని నడిమి గడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మంగళ వారం నాడు ఘనంగా జరిగింది. అలియాబాద్ వాస్తవ్యుడు బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి పూజ, శాంతి వచనం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట, శివుని విగ్రహము, శాంతి హోమం తదితర కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తామని బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శామీర్ పేట్ మండలం తో పాటు పరిసర గ్రామంలో ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ కంఠం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లింగం, లక్ష్మణ్, భారత్, అనిల్, హరికృష్ణ,బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి భారీ షాక్

### కారు దిగి హస్తం గూటికి చేరిన

**జయభేరి, ఘటకేసర్ :**

ఘటకేసర్ మునిసిపల్ కౌన్సిలర్లు పలువురు ప్రజాప్రతినిధులు , కందువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్. ప్రజాస్వామ్య పాలనకి వ్యతిరేఖంగా వ్యవహరిస్తున్న BRS ప్రభుత్వంని గద్దె దించగలిగె పార్టీ కాంగ్రెస్ గా భావిస్తునం అని చేరినవారు వారు మాట్లాడడం జరిగింది. 3వ వార్డ్ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి,6వ వార్డు కౌన్సిలర్ నస్రీన సుల్తానా,10వ వార్డ్ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్ ,11వ వార్డ్ కౌన్సిలర్ కడుపోల మల్లేష్,15వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ యాదవ్,18వ వార్డు కౌన్సిలర్ కూతాడి రవీందర్. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తో కలిసి పని చేయాలి అని పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతినాయకుడు ప్రజల్లోకి వెళ్లాలి అని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో బాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు కట్ట జనార్దన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాల యాదవ్, భాను ప్రకాష్, మచందర్ రెడ్డి, మాధవ రెడ్డి, ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు బారి ఎత్తున పాల్గొన్నారు.





## గ్రామ గ్రామన ఎన్నికల ప్రచారం

**జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్ 31 :**

గ్రామ గ్రామన ఎన్నికల ప్రచారాలు మొదలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ప్రచార రథాన్ని సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు, ఓటర్లు బిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే గా చామకూర మల్లారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఉన్నది అంటే అది నా వలే..

**జయభేరి, నకిరేకల్ టౌన్, అక్టోబర్ 31 :**

కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నకిరేకల్ నియోజకవర్గంకి విచ్చేసిన శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ కి నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు, మెయిన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పాలొన్న కోమటిరెడ్డి మెహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు.. అనంతరం నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఈ నియెజకవర్గంలో 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఉన్నది అంటే అది నా వలే.. నేను ఏ యెక్క కార్యకర్తను కూడ ఇబ్బందులు పెట్టలేదు నీకు ఎమ్మెల్యే గా 2009 లో టిక్కెట్ ఇప్పిచింది నేను వాడు, వీడు అన్ని మాట్లాడుతున్నావు నేను ఎవరికైనా తప్పు కానీ, దౌర్జన్యం చేశాన వారి గురించి మాట్లాడం నా విలువ తక్కువ నువ్వు నీ ఆఫీసులో ఏమి పని చేస్తావో అందరికి తెలుసు వాళ్లే నీకు సరైన బుద్ధి చెప్పుతారు. నల్గొండ జిల్లాలో నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గం మెత్తం అభివృద్ధి చేసుకుందాం.. మా ఎమ్మెల్యే వీరేశం అన్ని సంబోధించారు.. వేముల వీరేశం మాట్లాడుతూ.. ఈ ప్రాంత రాజకీయ ఉద్భతుడు, అనేక కోసులు, ఎన్నో ఉద్యమాలు చేసి కాంగ్రెస్ జెండాను బ్రతికించిన నాయకుడు సాగర్ అన్న ఈ రోజు కాంగ్రెస్ కండువా కప్పుకొని వచ్చిన వారికి ఇవే మా ఘన స్వాగతం. సాగరన్న, గంగాధర్ చేరికతో ఇక్కడ వారు వన్ సైడ్ యె. రేపటి నుంచి రామన్నపేట, చిట్యాల, నార్కటపల్లి మండలాల్లో బిఆర్ఎస్ పార్టీకి ఊడుచుకపోతుంది చూడండి. సాగర్ అన్న గురించి నువ్వు మాట్లాడినవు, మారి నువ్వు ఎందుకు అంతా పోట్టిగా ఉన్నావు. ప్రజా ప్రతినిధులకు చట్టసభలు అంటే గౌరవం ఉండాలి. నేను మాట్లాడటం తలచుకుంటే నీకంటే ఎక్కువ మాట్లాడుతా. పదే పదే ఈ కేసులు ఆ కేసులు అని మాట్లాడుతున్నావు. ఇగో తీసుకోపో ఎక్కడైనా ఈ కేసులో నా పేరు ఉంటే నేను పోటీ నుండి తప్పుకుంటా మరి నీకు దమ్ముందా. లేకుంటే రాజ్యాంగం ప్రకారం నీపై చట్ట పర్య చర్యలు తీసుకుంటా. నువ్వు ఏమి అభివృద్ధి చేయలేదు కాబట్టే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నావు. ఇకనుంచి నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోము. నువ్వు చదువుకుంటే కదా రాజ్యాంగం మీద అవగాహన ఉండేది. సాగర్ అన్న కాలి దగ్గరికి కూడా పనికిరావు ఆయనకు దండం పెడితేనే కదా నీకు టికెట్ ఇప్పిచింది ఇందిరామరాజ్యం లో కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు అయిటిపాముల లిఫ్ట్ ను పూర్తి చేసుకుందాం సోనియా గాంధీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీ స్టీమ్లను ప్రతి ఒక్కరికి తెలియజేయండి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, అభివృద్ధి కావాలనుకుంటున్నారు. అన్ని వర్గాల బాధపెట్టిన ఈ ప్రభుత్వంని గద్దె దించ్చుతారు. 30 తారీఖు నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా మనవి. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మండల యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్, కట్టంగూర్ యంపిపి జెల్లా ముత్తిలింగం, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు,ప్రజపతినిదులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.








## నల్లగొండ మార్పు కోసం అవకాశం ఇవ్వండి పిల్లి రామరాజు యాదవ్

**జయభేరి, నల్గొండ, అక్టోబర్ 31:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మాడ్గులపల్లి మండలం దాచారం & చేర్వుపల్లి గ్రామంలో పేదల కష్ట నష్టాలు తెలిసిన వ్యక్తిగా నిరంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని బీసీ బిడ్డగా అవకాశం ఇవ్వండి అని గడప గడపకు వెళ్లి ఓటును అభ్యర్థించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్లగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్లగొండ నియోజకవర్గంలో 70 సంవత్సరాలు 15 సార్లు ఎమ్మెల్యేలుగా గెలిస్తే ఎవరు కూడా నల్గొండ నుంచి కాలేరు.. ఎక్కడి నుంచి వచ్చి ఎమ్మెల్యేలు అవుతున్నారు. ఎన్నికల వరకు మాయమాటలు చెప్పి గెలుపొందిన తర్వాత మన కంటికి కూడా కనబడరు. ఇద్దరు నాయకులు డబ్బు మదంతో లక్షల రూపాయలు పెట్టి ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారు.20 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు ఏం చేశారో తెలుసు, ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన నాయకుడు ఏం చేశారో మీ అందరికి తెలుసు. బీసిబిడ్డగా పేదల నాయకునిగా నాకు ఒక అవకాశం ఇవ్వండి నల్లగొండలో మార్పు చేసి చూపిస్తా.. నాకు నియోజకవర్గం సబ్బండ వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రేపు నవంబర్ 30వ తేదీన జరుగబోయే ఎన్నికల్లో సింహం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని అభ్యర్థించారు.





## బీఆర్ఎస్ పార్టీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మేడిపల్లి పీఎస్ లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**జయభేరి, మేడిపల్లి :**


ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలపై కఠిన చర్యలు తీసుకోని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కోరారు. ఈ మేరకు గత రెండు రోజుల క్రితం పీర్జాదీగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అధ్వర్యంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు గాను జనసమూహంతో సమావేశం ఏర్పాటు చేసి మందు పార్టీ ఏర్పాటు చేసారని, ఈ సమావేశానికి పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డిలు కూడా హాజరయ్యారని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారనే విషయం సామజిక మద్యమాలలో చక్కర్లు కొట్టిందని, దీనిపై ఎన్నికల విధులలో ఉన్న అధికారులు కూడా ఫిర్యాదు చేశారని, కంటితిడుపు చర్యగా ఒకరిద్దరిపై కేసులు నమోదు చేశారని, అసలు బాధ్యులైన వారిపై కేసు ఎందుకు నమోదు చెయ్యలేదని ప్రశ్నించారు. ఈ సంఘటనను ఇలాగే వదిలేస్తే ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీ ప్రలోభాలు ఇంకా ఎక్కువ అవుతాయని వాపోయారు. ఎన్నికల నియమావళి బీఆర్ఎస్ నేతలకు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగంగా ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ ఏలా సాధ్యమవుతుందని అవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైౖ బీఆర్ఎస్ పార్టీ నేతల అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడిపల్లి పోలీసులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగ్ల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఎర్ర ఐలేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, మజార్, ఉదయ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ధార్ వల్లభాయ్పటేల్ దేశ ఐకమత్యం, సమగ్రతకు చేసిన కృషి మరువలేనిది

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్31 :**

జిల్లా కలెక్టరేట్లో రాష్ట్రీయ ఏక్తా దివస్లో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, దేశసమగ్రత, ఐకమత్యం, భద్రత కోసం సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ భద్రతకు కృషి చేయాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ను పురస్కరించుకొని మంగళవారం జిల్లా అధికారులు, సిబ్బందితో ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తామని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాంమోహన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అయిదు లోకాలు.. అయిదుగురు హీరోయిన్లు!

విజయావారి క్లాసిక్ 'జగదేకవీరునికథ' సినిమా గుర్తుందా? అందులో రామారావు.. ఇంద్రుడి కూతురైన జయంతిని, నాగేంద్రుడి కూతురైన నాగినినీ, వరుణదేవుడి కూతురైన వారుణిని, అగ్నిదేవుడి కూతురైన మరీచిని పెళ్లాడేసి జగదేకవీరుడు అనిపించేసుకుంటాడు. జయంతి పాత్ర పోషించిన బి.సరోజాదేవి అందులో మెయిన్ హీరోయిన్ అయితే.. మిగిలిన ముగ్గురూ సైడ్ హీరోయిన్లన్నమాట. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కూడా ఇలాంటి కథతోనే ప్రేక్షకులను పలకరించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో కూడా చిరంజీవి.. దేవ, దానవ, పాతాళ, యక్ష, భూ లోకాలన్నీ తిరిగి వస్తాడంట. ఈ లోకాలన్నీ చుట్టొచ్చేది ఎందుకోసమంటే, ఓ పాప కోసం అని తెలుస్తున్నది. ఎలాగూ లోకాలు తిరుగుతున్నాడు కాబట్టి, లోకానికొక కథానాయిక ఉంటే సబబు అనుకున్నాడేమో దర్శకుడు వశిష్ఠ. మొత్తం అయిదు లోకాలకు గాను, అయిదుగురు హీరోయిన్లను ఖరారు చేసేపనిలో ఉన్నాడట. మొన్నటివరకూ అనుష్క, మృణాళ్ ఠాకూర్ పేర్లు మాత్రమే వినిపించాయి. రీసెంట్‌గా ఐశ్వర్య రాయ్ పేరు కూడా బలంగానే వినిపిస్తున్నది. మరో ఇద్దరు కథానాయికలను ఎంపిక చేయాల్సివుందని సమాచారం. మరి ఈ అయిదుగురిలో అసలు నాయిక ఎవరనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుఱ్ఱా సంభాషణలు అందించనున్న విషయం తెలిసిందే.



## మృణాళ్‌ఠాకూర్ వీడియోలకు నెటిజన్లు ఫిదా

ఇప్పుడు ఇండస్ట్రీతోపాటు నెటిజన్లు, మూవీ లవర్స్ అంతా జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఠక్కున చెప్పే పేరు మృణాళ్‌ఠాకూర్. లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకున్న ఈ మరాఠీ భామ సీతారామం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఈ చిత్రంలో మృణాళ్ ఠాకూర్ పోషించిన సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్ర ప్రేక్షకులకు చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. సోషల్ మీడియాలో వన్ ఆఫ్ ది లీడింగ్ క్వీన్‌గా మారిన ఈ బ్యూటీకి సంబంధించి ఏదైనా పోస్ట్ వచ్చిందంటే ఖచ్చితంగా వైరల్ అవ్వాల్సిందే. తాజాగా మృణాళ్‌ఠాకూర్ పలు ఈవెంట్స్‌కు సంబంధించిన బీటీఎస్ వీడియో ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో సాగుతున్న ఈ వీడియో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తోంది. ఇటీవలే **Aankh Micholi** ప్రమోషన్స్‌లో భాగంగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ **Aankh Micholi**లో హీరోయిన్‌గా నటిస్తోంది. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల కానుంది. హిందీలో మరో రెండు సినిమాలు చేస్తోంది మృణాళ్ ఠాకూర్ . తెలుగులో నానితో కలిసి హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ నటిస్తోన్న ఫ్యామిలీ స్టార్‌లో ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తోంది.



## పెండ్లిపై నిత్యామీనన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

నిత్యామీనన్ పెళ్లి.. ఈ అంశం గురించి రెండుమూడేళ్లుగా ఎవరికి తోచినట్టు వాళ్లు రాసుకుంటూనేవున్నారు. కానీ నిత్యా మాత్రం మౌనంగానే ఉండిపోయిందిగానీ పెద్దగా సమాధానాలు చెప్పిన సందర్భాలు తక్కువే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాత్రం పెళ్లిపై తనకున్న అభిప్రాయం గురించి వివరంగా చెప్పింది నిత్య. 'నేను సంస్కృతిని గౌరవిస్తా. సంప్రదాయబద్ధంగా పెరిగిన అమ్మాయిని. నా గురించి ఏమీ తెలీకుండానే పనిగట్టుకొని నాపై కొందరు దారుణమైన రాతలు రాశారు. అప్పుడు నిజంగా బాధపడ్డా. చివరికి నా పెళ్లి విషయంలోనూ చాలా రూమర్లు వచ్చాయి. కొందరైతే పెళ్లి జరిగిపోయిందని కూడా రాసేశారు. ప్రోగ్రామ్స్ కూడా టెలికాస్ట్ చేశారు. వాటిని చూసి ఎంజాయ్ చేశాను తప్ప సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకోను కూడా. నిజానికి పెళ్లి అనే అంశంపై నాకు ఖచ్చితమైన అభిప్రాయం ఉంది. స్థిరమైన ఆలోచనలూ ఉన్నాయి. పెళ్లి అనేది స్త్రీపురుషులిద్దరికీ ఆర్థికపరమైన భరోసా ఇవ్వాలనేది కొందరి అభిప్రాయం. నా వరకూ అది అక్కర్లేదు. సామాజిక భద్రత కావాలి. అలాంటి భరోసా ఇచ్చే అబ్బాయి దొరికితే తప్పకుండా చేసుకుంటా' అంటూ మనసును ఆవిష్కరించింది నిత్యామీనన్.

## ఎక్స్‌ట్రార్డినరీ కామెడీ ఎంటర్‌టైనర్

నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్'. వక్కంతం వంశీ దర్శకుడు. శ్రీలీల కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో హీరో నితిన్‌ను జూనియర్ ఆర్టిస్ట్ పాత్రలో పరిచయం చేశారు. 'బాహుబలి2' దండాలయ్య పాటలో నాలుగో వరుసలో ఓ జూనియర్ ఆర్టిస్టుగా కనిపిస్తానని నితిన్ చెప్పడం, అందుకు కౌంటర్‌గా అతని తండ్రి రావు రమేష్ 'జూనియర్ ఆర్టిస్టువి..నీకెందుకురా ఇన్ని ఎక్స్‌ట్రాలు' అంటూ సైటెర్ వేయడం చక్కటి వినోదాన్ని పంచింది. యాక్షన్, కామెడీ ప్రధానంగా టీజర్ ఆకట్టుకుంది. ఆద్యంతం హాస్యప్రధానంగా సాగే చిత్రమిదని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి హారిస్ జైరాజ్ సంగీతాన్నందిస్తున్నారు సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com